క్లుప్తంగా

1000 మందికి అన్నదానం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో రామాలయం వద్ద గురువారం వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని–కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం చేశారు. అలాగే పేదలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల దశరథరామారావు, పాల సంఘం చైర్మన్ చల్లా వేణుధర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్‌లు తండు లింగమూర్తి, బూర్గుల రాంబాబు, వార్డు సభ్యులు దేశిడి సందీప్‌రెడ్డి, జీడి మహేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపేంద్రచారికి నివాళి

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు అనంతోజు ఉపేంద్రచారి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్యకర్తలు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించి వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసుకుంట్ల సైదులు, డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, బయ్యం లింగయ్య, పోతులూరి చారి, సోమయ్యచారి, అనంతోజు రవి, కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, కళింగారెడ్డి, వికాస్, శ్రీను, జయలక్ష్మి, భద్రయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఊరేగింపు



మాచారంలో విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

పెన్‌పహాడ్ : మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మహాబలిపురంలో తయారు చేయించిన విగ్రహాలను గురువారం గ్రామానికి తీసుకువచ్చి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను దేవాలయంలో భద్రపర్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత గ్రంధి వెంకటేశ్వర్లు, సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, కందిమళ్ల కరుణాకర్‌రెడ్డి, బొల్లక రామయ్య, యగ్గడి జనార్దన్, కారింగుల వెంకన్న, పేరం మధు, భూక్య సురేందర్, బక్కయ్య, వీరబోయిన సైదులు, వెంకన్న, దేవయ్య పాల్గొన్నారు.

పోరెళ్ల దాస్ వర్ధంతి



పోరెళ్ల దాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పోరెళ్ల దాస్ 5వ వర్ధంతిని సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెళ్ల దాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, యాదగిరి, రాంప్రభు, ప్రవీణ్, జైచందర్, కిష్టు నాయక్, లక్ష్మయ్య, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త తీర్పుపై స్పందించాలి

కోదాడఅర్బన్ : పట్టణంలోని పెద్ద మసీదుకు అనుగుణంగా ఉన్న దుకాణాల సముదాయాలకు బహిరంగ వేలం నిర్వహణకు లోకాయుక్త కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, నాయకులు, ముస్లిం పెద్దలు స్పందించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతకు వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన దుకాణాలున్నా.. అన్యమతస్తులు దుకాణాలను ఎక్కువ మొత్తంలో కిరాయిలకు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 25ఏళ్లుగా ఉన్న సమస్యలను కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో లోకాయుక్త తీర్పునిచ్చిందన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాతలు

చిలుకూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం గ్రామానికి చెందిన బాలేబోయిన గురవయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బాలేబోయిన రవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండాకాలం పూర్తయ్యేంత వరకు చలివేంద్రాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ కనకయ్య, పిల్లుట్ల కృష్ణయ్య, బొడ్డు కాశయ్య, కొండా శ్రీరాములు, కొండా రాంబాబు, కొండా సతీష్, పుల్లయ్య, గోపి, మాధర్, అజయ్, వీరస్వామి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



సూర్యాపేటలోని వేదాంత భజన మందిరంలో వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు



సూర్యాపేటలోని శ్రీరాంనగర్‌లో వేడుకల్లో పాల్గొన్న భక్తులు



సూర్యాపేటలోని బాలాజీ నగర్‌లో వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



సూర్యాపేటలోని 44వ వార్డులో వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



సూర్యాపేటలోని 18వ వార్డులో వేడుకల్లో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



సూర్యాపేట రూరల్ : రాజానాయక్ తండాలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న జెడ్పీటీసీ



పెన్‌పహాడ్ : అనంతారంలో..



అర్వపల్లి : కుంచమర్తిలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ దంపతులు



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీవేదాంత భజన మందిరం, అంబేద్కర్‌నగర్ రామాలయం, శ్రీరాంనగర్ అభయాంజనేయస్వామి దేవాలయం తదితర దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలంకార్ రోడ్, విద్యానగర్ బేబీమూన్ స్కూల్ వద్ద, బ్రాహ్మణ కల్యాణ మండపం, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. 44వ వార్డులో మాజీ మంత్రి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, 16వ వార్డులో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ సభ్యులు శాంతాబాయి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో..

పట్టణంలోని బాలాజీనగర్ పాత నోబుల్ స్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, 15, 31వ వార్డుల కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, కొండపల్లి నిఖిలదిలీప్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లోని బేబీమూన్ స్కూల్ వద్ద..

విద్యానగర్‌లోని బేబీమూన్ స్కూల్ వద్ద స్థానిక కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలంకార్ చౌరస్తాలో..

శ్రీసీతారామ వసంత కల్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో అలంకార్ చౌరస్తాలో గురువారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాబ్యాంక్ చైర్మన్, కల్యాణ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యాం, సభ్యులు గుడిపాటి సురేష్, కాసం జగన్, గుండా శంకర్, ఏకాంబరం, యాదగిరి, మధు, రమేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : కుంచమర్తిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ దంపతులు పాల్గొని పూజలు చేయగా, తిమ్మాపురం రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్ దంపతులు జరిపించారు. అలాగే తిమ్మాపురం సూర్యక్షేత్రంలో సీతారాముల కల్యాణో త్సవం నిర్వహించారు. అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు జరిపారు. ఆయా వేడుకల్లో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, గోవర్ధన్, నర్సింహాచారి, చైర్మన్ చల్లా వేణుధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, లింగమూర్తి, మహేష్, గణపురం నరేష్, పజ్జూరి మోహన్‌రెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి, దాసరి సోమయ్య, సోమశేఖర్, హరిప్రసాద్, పెద్ది శ్రీను, జెలేందర్, కొప్పుల సోమిరెడ్డి, సులోచన పాల్గొన్నారు.

తిరుమలగిరి : శ్రీరామ నవమి వేడుకలను తిరుమలగిరి మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాత గ్రామంలో యాదవ సంఘం ఆ ధ్వర్యంలో కల్యాణ వేడుకలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తునికిపాటి రాంబాబు, సామ అంజనేయులు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, లింగయ్య, యాదగిరి, సోమయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చెట్లముకుందాపురం, అనంతారం, అన్నారం, దోసపహాడ్, మహ్మదాపురం, పొట్లపహాడ్, చీదెళ్ల, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆత్మకూర్ (ఎస్) : మండలవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.

మద్దిరాల : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తులు గురువారం వైభవంగా నిర్వహించారు. కుక్కడంలో శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాలయంలో పులుగుజ్జ సైదులు–సమత, బానోత్ వెంకన్న–మంజుల దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో రాములోరి కల్యాణ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాలతో పాటు బిక్కుమళ్ల, మాచనపల్లి, ఎర్రపహాడ్, సింగారం, వెంకెపల్లి గ్రామాల్లో స్వామివారి కల్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నాగారం : శ్రీరామ నవమి వేడుకలను మండల పరిధిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మాచిరెడ్డిపల్లి, పస్తాల, పసునూర్, లక్ష్మాపురం, విజయ్‌నగర్ కాలనీ, వర్ధమానుకోట, ఈటూరులోని సీతారామచంద్రస్వామి, శ్రీభక్తాంజనేయ స్వామి, రామాంజనేయస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు సీతరామచంద్రస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంతో పాటు కర్విరాల, అన్నారం, వెలుగుపల్లి, వెంపటి రావులపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తుంగతుర్తిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అలాగే కర్విరాలలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో, ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, పూజారులు కాటూరి రామచార్యులు, శంకరమంచి శేషశర్మ, భక్తులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, తదితరులు



తిరుమలగిరిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్



సూర్యాపేట రూరల్ : శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్



ఆత్మకూరులో వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



సూర్యాపేటలోని బాలాజీ నగర్‌లో..



తిమ్మాపురం సూర్యక్షేత్రంలో కల్యాణోత్సవం



నాగారం : మాచిరెడ్డిపల్లిలో కల్యాణానికి దేవతామూర్తులను తీసుకెళ్తున్న భక్తులు



మద్దిరాల : రెడ్డిగూడెంలో కల్యాణ మహోత్సవం



నూతనకల్ : తాళ్లసింగారంలో..



నాగారం : విజయ్‌నగర్ కాలనీలో..



మద్దిరాల : కుక్కడం గ్రామంలో అన్నదానం..

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



కేజీబీవీలో విద్యార్థినులకు పరీక్షప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న అక్షర ఫౌండేషన్ చైర్మన్ రాంకుమార్

మద్దిరాల : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సూర్యాపేట వారి సౌజన్యంతో గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాస రాంకుమార్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు సోల్లేటి ఉపేంద్రచారి, కేజీబీవీ సీఆర్‌టీ ఉపాధ్యాయులు దుర్గ, అనూష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి, శివాలయం, దుర్గా మహేశ్వరి దేవాలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన దొంగరి భిక్షమయ్య అలియాస్ బజారయ్య–లింగమ్మ, సైదమ్మలు రూ. 1,01,016లను గురువారం దేవాలయ చైర్మన్, సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, మల్లెపల్లి రామయ్య, అర్తి కేశవులు, మల్లేపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీకాంత్‌రాజ్

అర్వపల్లి : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు. సూర్యానాయక్‌తండాకు చెందిన లునావత్ రాము అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా గురువారం ఫౌండేషన్ తరఫున రూ.4వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే కోడూరులో అనారోగ్యంతో బాధపడుతున్న గంట శ్రీరాములుకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బైరబోయిన సైదులు, ఆయా గ్రామాల ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి శ్రీను, శీలోజు విశ్వనాథంలు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ శుక్రవారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఇరు కుటుంబాలకు రూ. 5,000ల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చిప్పలపల్లి నాగార్జున, మల్లేపాక సోమయ్య, కె.సతీష్, శ్రీకాంత్, విక్రమ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఓడిస్తేనే రేషన్‌కార్డులు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



బొప్పారంలో ఆయుష్మాన్ భారత్ క్యాంపును ప్రారంభిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

ఆత్మకూర్ (ఎస్) : తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం బొప్పారం గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ.5లక్షల ఆరోగ్య బీమా లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం కింద 1350 రకాల చికిత్సలకు దేశంలోని అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స చేయించుకునే అవకాశమున్నదని.. ఈ పథకంలో ప్రజలంతా చేరాలన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం అవసరమో కాదో ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవిలే లింగరాజు, సంధ్యాల సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు ఏలేటి భిక్షంరెడ్డి, మండల నాయకులు ఎడ్ల నగేష్, భాషపంగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



పరీక్ష సామగ్రి అందజేస్తున్న దాతలు

మునగాల : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని చార్లెస్ హోమ్ అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు బ్రదర్ జాటోత్ డేవిడ్‌రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ట్రినిటీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 26మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్, పాఠశాల డైరెక్టర్ ముల్లంగి జానికివనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్‌రాజు, పాస్టర్ సుందర్‌రావు, ప్రైవేట్ ఉపాధ్యాయ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమరోజు సైదులు, మాడుగుల రాహుల్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సన్నాహాలు

- జాజిరెడ్డిగూడెం మండలంలో ఈసారి 19కొనుగోలు కేంద్రాలు
- యాసంగిలో 3,98,740క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా

అర్వపల్లి : యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష జరిపారు. ఈసారి జాజిరెడ్డిగూడెం మండలంలో 19ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో 10కేంద్రాలు ఐకేపీ, 5కేంద్రాలు పీఏసీఎస్, 2కేంద్రాలు డీసీఎంఎస్, 2కేంద్రాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్నాయి. ఈసీజన్‌లో 3,98,740క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మరో వారంలో వరికోతలు మొదలు కానున్నాయి. మండల వ్యాప్తంగా 19కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా అన్ని కేంద్రాల్లో తగు వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు. రామన్నగూడెం, కుంచమర్తి కేంద్రాలు బోళ్లపై ఏర్పాటు చేస్తుండటంతో చిన్నపాటి వర్షం వచ్చినా బండలపై పోసిన ధాన్యం కొట్టుకపోతుంది. ఇక్కడ ధాన్యం కొట్టుకపోకుండా ముందే ఏర్పాట్లు చేయాల్సి ఉంది. మిగిలిన కొన్ని గ్రామాల్లో కూడా కేంద్రాలకు స్థలాలు దొరక్క వరి పొలాల మధ్యలోనే కేంద్రాలు ఏర్పాటు చేస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు ఇబ్బంది లేని ప్రదేశంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

కేంద్రాలకు సరైన స్థలాలు చూడాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మండలంలో సరైన స్థలాలు లేక రైతులు ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నారు. ఈసారి ముందే కేంద్రాలకు అనువైన స్థలాలను ఎంపిక చేసి తగు వసతులు కల్పించాలి.

– వజ్జె శ్రీనివాస్, రైతు సంఘం నాయకుడు

ధాన్యాన్ని శుభ్రం చేసి తీసుకురావాలి



రైతులు ప్రస్తుత యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టి తీసుకురావాలి. మండలంలో ఈసారి 19వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయి. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందవచ్చు.

– మల్లేష్, ఏపీఎం, ఐకేపీ

రూ.10లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం

మునగాల : మునగాల మండల పరిధిలోని ముకుందాపురంలో సర్పంచ్ పందిరి కళావతి తన సొంత ఖర్చులు రూ.10లక్షలతో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను గురువారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఖాళీ ప్రదేశంలో ఫంక్షన్‌హాల్ నిర్మించి గ్రామప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిద్దారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతగానో ఉపయోగపడనుందని సర్పంచ్ తెలిపారు. అనంతరం ఇదే ఫంక్షన్‌హాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పనస నాగేశ్వరరావు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బొళ్ల వెంకటరెడ్డి, గ్రామపెద్దలు తాళ్లపాక సైదులు, శేఖర్‌రెడ్డి, సైదులు, శ్రీపాల్‌రెడ్డి, పాలకవర్గం పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

మునగాల : ముకుందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత ముకుందాపురంలో వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తన సొంతంగా రూ.1.5లక్షలతో పలు కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. గ్రామంలోని 12కూడళ్లలో 25కి పైగా కెమెరాలను ఏర్పాటు చేశారు. కోటిరెడ్డి అమ్మమ్మ గారి ఊరైన ముకుందాపురంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను ఏప్రిల్ మొదటి వారంలో జిల్లా ఎస్పీ ప్రారంభించనున్నట్లు సమాచారం.